# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-02 13, జూలై 2018

పాడి పరిశ్రమ సంఘాల సభ్యులకు సబ్సిడీపై బర్రెలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ సొసైటీలకు చెందిన 2.13లక్షల మంది పాడి రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని చెప్పారు. ఒక్కో యూనిట్ కు రూ.80 వేలు కేటాయించాలని, రూ.5వేల వరకు అదనంగా రవాణా ఖర్చుల కోసం ఇవ్వాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం, ఇతరులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని చెప్పారు. ఎక్కడి నుంచైనా, ఎవరి నుంచైనా పశువులను కొనుక్కునే అవకాశం రైతులకు కల్పించాలని వివరించారు.

..........................................................................................

**సిపిఆర్ఓ టు సిఎం**